క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన సంఘం సభ్యులు

నాగారం : తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ (టీపీఎస్ఏ) మండల నూతన కమిటీని బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడిగా జలగం అంబేద్కర్, ప్రధాన కార్యదర్శిగా గూడురు సంతోష్, కోశాధికారిగా వేముల వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా జి.చంద్రశేఖర్, అరుణ్, సతీష్‌యాదవ్, శోభన్‌బాబు, గోపి, సురేష్, భవాని, శివకుమార్, నజీర్‌బాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జలగం అంబేద్కర్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు వైద్యపరీక్షలు



చిన్నారులను తూకం వేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

అర్వపల్లి : మండల పరిధిలోని కోడూరు అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు బుధవారం మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్ ప్రత్యేక వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అతి తీవ్ర లోప పోషణ, తక్కువ తీవ్రలోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించి పరీక్షలు చేసి వారికి మందులు, బాలామృతం ప్లస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత, హెల్త్ సూపర్‌వైజర్ లలిత, అంగన్‌వాడీ టీచర్ సునీత, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా శంకర్‌రెడ్డి

నూతనకల్ : మండల కేంద్రంలోని తొట్ల మల్సూర్ స్మారక భవనంలో బుధవారం సీపీఎం మండల మహాసభ నిర్వహించారు. ఈ సభలో పార్టీ మండల కార్యదర్శిగా కందాల శంకర్‌రెడ్డిని మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతో పాటు మరికొంత మందిని మండల కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. సభలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, బొజ్జ శ్రీను, దేవరకొండ యాదగిరి, పులుసు సత్యం, మట్టపల్లి సైదులు, అలీపురం సంజీవరెడ్డి, గజ్జెల సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఆత్మకూర్ (ఎస్) : మిషన్ భగీరథ నీటిలో తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఆర్ఓ ప్లాంట్లలో లవణాలు మిశ్రమాలు సమపాలల్లో ఉండాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలో గ్రామాలకు మిషన్ భగీరథ నీటిని అందించే సిబ్బందికి నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మూడో రోజు నీటి నాణ్యత, పైప్‌లైన్ లీకేజీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ సూపర్‌వైజర్లు, వాటర్‌మెన్ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నాగారం : కానిస్టేబుల్ హరీష్‌బాబు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్నేహితులు

నాగారం : మండల పరిధిలోని పసునూర్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ చిత్తలూరి హరీష్‌బాబు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడి టెన్త్‌క్లాస్ స్నేహితులు బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.40వేల ఆర్థిక సాయం అందజేశారు. వారిలో దిగోజు చంద్రశేఖర్, పంది శ్రీనివాస్, పత్తేపురం జానకిరాములు, మల్లేపాక సైదులు, చల్ల వనజ, వినీత, భూపతి మల్లేష్, పులుసు మల్లయ్య, నోముల సైదులు, నవీన్, సమ్మయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో ఇటీవల గ్రామపంచాయతీ వర్కర్ గంటా పెంటయ్య మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబ సభ్యులకు బుధవారం గ్రామానికి చెందిన పలువురు సమకూర్చిన రూ.16వేలను పలువురు గ్రామస్తులు అందజేశారు. కార్యక్రమంలో గంటా నాగయ్య, గంట రవిశంకర్, రాచకొండ అయోధ్య, లింగయ్య, గంటా రామకృష్ణ, అశోక్, మధుకర్, మధుసూదన్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

సూర్యాపేట పట్టణంలో పలు చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు ఎలాంటి రక్షణ వలయాలు లేకుండా ప్రమాదకరంగా ఉన్నాయి. స్థానిక విజయకాలనీ (ఎస్పీ క్యాంపు కార్యాలయం సమీపంలో) ఇలా ఇళ్ల మధ్య రక్షణ గోడలు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లు ఉండడంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు అటుగా వెళ్లినప్పుడు, వర్షాలు పడినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలని కాలనీప్రజలు కోరుతున్నారు.

– సాక్షి స్టాఫ్‌ఫొటోగ్రాఫర్, సూర్యాపేట



విజయకాలనీలో ఇళ్ల మధ్య ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు

ఆదమరిస్తే అంతే సంగతులు

సూర్యాపేట పట్టణంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో రోడ్డు వెంట కల్వర్టు ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కోతకు గురై కల్వర్టు కుంగింది. దీంతో రెయిలింగ్ వాల్ కూలడంతో అటుగా వెళ్లే వాహనదారులు ఆదమరిస్తే కాల్వలో పడే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతు చేసి రక్షణగా రెయిలింగ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

– సాక్షి స్టాఫ్‌ఫొటోగ్రాఫర్, సూర్యాపేట



ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు

ప్రతి కుటుంబం అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్ : ప్రతి కుటుంబం అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాల ప్రారంభంతో పాటు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మృతి చెందిన పశువుల బాధితులకు మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దడం కోసం సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి గోదావరి జలాలను అందించడంతో పాటు కేతిరెడ్డి ఆనకట్ట ద్వారా 15గ్రామాలకు సాగునీటిని అందించడం కోసం రూ.13కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం మాచనపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు చనిపోయిన పశువులు, గేదెలు, మేకలకు చెందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత, వ్యవసాయ అధికారి మురళీ, పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, నాయకులు తీగల గిరిధర్‌రెడ్డి, దరిపెల్లి వీరన్న, పన్నాల రమమల్లారెడ్డి, కట్టా మల్లారెడ్డి, చురుకంటి చంద్రారెడ్డి, అంజయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పాలనకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మండల కేంద్రంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, తీగల గిరిధర్‌రెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, పాల్వాయి నాగరాజు, పంతం వెంకన్న, వెంకన్న, ప్రవీణ్, సైదులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో దివ్యాంగులకు ట్రైసైకిళ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే సామేల్

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

తుంగతుర్తి : దివ్యాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆలీవ్ తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో 39మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక రకాల పథకాలను నిరుద్యోగులు, యువతీ, యువకులు, వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే కర్విరాలకొత్తగూడెంలోని సర్వే నంబర్ 10లో ఉన్న 17ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించి అందులో రానున్న రోజుల్లో 17వేల మెట్రిక్ టన్నుల గోదాంను నిర్మించనున్నట్లు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాలతో పాటు ఐటీఐ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. మన నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, తహసీల్దార్ దయానంద్, ఎంపీడీఓ శేషుకుమార్, సీడీపీఓ శ్రీజ, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనురాధ, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ శివశంకర్, ఎఫ్ఆర్ఓ వినోద్, ఐసీపీఎస్ లక్ష్మణ్, పార్టీ నాయకులు సుంకరి జనార్దన్, దాయం ఝాన్సీరాజిరెడ్డి, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, చింతకుంట్ల వెంకన్న, ఉప్పల రాంబాబు, దాసరి శ్రీను, శంకర్, అనోక్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్ : పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సామేల్

మృతుల కుటుంబాలకు పరామర్శ..

అర్వపల్లి : అర్వపల్లి మాజీ ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్ తండ్రి లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం ఎమ్మెల్యే మందుల సామేల్ లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా జాజిరెడ్డిగూడెంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు తాటిపాముల జలేందర్ తండ్రి సోమయ్య ఇటీవల మృతిచెందగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ వైస్‌ఎంపీపీ సుంకరి జనార్దన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, దాసరి సోమయ్య, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, బైరబోయిన మహరాజు, రామలింగయ్య, సైదులు, డాక్టర్ లక్ష్మణ్, పాలెల్లి సురేష్, రవీందర్‌నాయక్, నాయకులు ఉన్నారు.

కుమారుడు పోషించడం లేదని ఆర్డీఓకు ఫిర్యాదు



ఆర్డీఓ వేణుమాధవరావుకు వినతిపత్రం అందిస్తున్న వృద్ధ దంపతులు

భానుపురి (సూర్యాపేట) : కుమారుడు పోషించడం లేదని, తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆత్మకూర్ (ఎస్) మండలంలోని కందగట్ల గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు అర్రూరు నర్సయ్య, అర్రూరు అనసూర్యలు బుధవారం సూర్యాపేటలో ఆర్డీఓ వేణుమాధవరావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు గ్రామంలో ఐదెకరాల భూమి ఉందని, ఒక కుమారుడు రమణ ఉన్నాడని తెలిపారు. కొన్నేళ్లుగా ఈ భూమిని తమ కుమారుడే సేద్యం చేసుకుంటున్నాడని, అయితే మూడేళ్లుగా ఎలాంటి ధాన్యం ఇవ్వడం లేదన్నారు. ఈ విషయమై పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టినా వినడం లేదన్నారు. తమకు మంత్రాలు వస్తాయని, గ్రామంలో ఉండొద్దని రాత్రి గృహనిర్బంధం చేసి కుమారుడు, కోడలు, మనుమండ్లు ఇంట్లోంచి వెళ్లగొట్టారని తెలిపారు. భౌతికంగా, మానసికంగా క్షోభకు గురిచేస్తున్న కుమారుడు, కోడలు, మనుమండ్లపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులపై విమర్శలు మానుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నూతనకల్ : కాంగ్రెస్ ప్రజాప్రతినిధులపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ చేస్తున్న అర్థరహితమైన విమర్శలు మానుకోకుంటే ప్రజలు తగిన బుద్ధిచెబుతారని కాంగ్రెస్ నాయకుడు దరిపెల్లి వీరన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్‌పై వ్యక్తిగత దూషణలు చేసిన కిషోర్ తన జీవితంలో ఆయన చేసిన పనులను నెమరవేసుకోవాలన్నారు. ఉద్యమ ముసుగులో ప్రత్యర్థులను చంపి ఉద్యమానికి అంటగట్టిన చరిత్ర నీదేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా విమర్శలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు కాస శంకర్‌యాదవ్, నాయకులు మెంచు లింగమల్లు, కనకటి నగేష్, జాల మహేష్, వేల్పుల రఘు, రాచకొండ ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

మంత్రి వెంకట్‌రెడ్డిని విమర్శించే స్థాయి గాదరి కిశోర్‌కు లేదు

అర్వపల్లి : ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తున్న రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కు లేదని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నిద్ర సంపత్‌నాయుడు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రి వెంకట్‌రెడ్డిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం తగదన్నారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు.

సూర్యాపేటలో 25న మెగా రక్తదాన శిబిరం

నూతనకల్ : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఈనెల 25న నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎస్ఐ మహేంద్రనాథ్ కోరారు. బుధవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పోలీసు కళాజాత బృందంతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని రక్తదాన శిబిరంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కుటుంబాలను స్మరించుకుంటూ ప్రతిఒక్కరూ రక్తదాన శిబిరంలో పాల్గొనాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కళాజాత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

క్షయ రహిత సమాజానికి కృషి చేయాలి



క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరంలో పాల్గొన్న వైద్యసిబ్బంది, గ్రామస్తులు

నాగారం : క్షయ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సామాజిక ఆరోగ్య అధికారి (సీహెచ్ఓ) బిచ్చునాయక్ కోరారు. బుధవారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో టీబీ యాక్టివ్ కేసుల నిర్ధారణ (క్షయ వ్యాధి నిర్ధారణ) శిబిరాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. క్షయ వ్యాధిని 2025 నాటికి భారతదేశంలో పూర్తిగా నిర్మూలించాలని కోరారు. ఎవరికైనా టీబీ లక్షణాలు ఉంటే ఆందోళన చెందకుండా పరీక్షలు చేయించుకోవాలని, టీబీని సకాలంలో గుర్తించి చికిత్స అందిందిస్తే పూర్తిగా నయం అవుతుందన్నారు. ఎవరికైనా క్షయ లక్షణాలు ఉంటే స్థానిక ఆశకార్యకర్తలను, ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో సహజ కాన్పులు కావాలని గర్భిణులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ నజీయా, సూపర్‌వైజర్ రామచంద్రు, ప్రవీణ్‌రెడ్డి, యాదగిరి, కళమ్మ, బేబి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెవిటి వెంకన్నకు కార్పొరేషన్ పదవి ఇవ్వాలి

నాగారం : కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్‌కు కార్పొరేషన్ పదవి ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు ఎస్‌కె.వలీ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ నాయకులు అక్బర్‌పాష, ఫరీద్, జాన్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో బీసీలకు అన్యాయం

మద్దిరాల : కాంగ్రెస్ పార్టీలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని భారత యాదవ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిటి మహేష్‌యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అంటే రెడ్ల పార్టీగా మారిందని అన్నారు. 40ఏళ్ల పార్టీ మాత్రమే ప్రాణంగా పెట్టుకొని జిల్లాలో పేద ప్రజలకు అండగా ఉంటున్న చెవిటి వెంకన్నకు చిన్న రైతు కమిషన్ సభ్యుడి పదవి ఇవ్వడం తగదన్నారు. ఆయన వెంట మోడెం స్వామి, ఏల్లేష్, రాము, నరేష్, సూరి, నర్సయ్య, రమేష్ పాల్గొన్నారు.

3న కోదాడలో సదర్ సమ్మేళనం

కోదాడ : కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నవంబర్ 3వ తేదీన నిర్వహించబోయే సదర్ సమ్మేళనంలో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల యాదవ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు ఈదుల కృష్ణయ్యయాదవ్ కోరారు. ఈమేరకు బుధవారం కోదాడలోని లింగమంతులస్వామి దేవాలయంలో సదర్ సమ్మేళన పోస్టర్‌ను యాదవ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సదర్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఎస్‌ఎం శ్రీకాంత్ యాదవ్, కమిటీ అధ్యక్షుడు బొల్లం సిద్దుయాదవ్, వీరబాబు, లింగంయాదవ్, సాయియాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, గుండెల సూర్యనారాయణ, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, చిమట శ్రీనివాస్‌యాదవ్, మోదాల ఉపేందర్, మల్లేష్‌యాదవ్, మురళీకృష్ణ, మేకల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

దాడి చేయడం తగదు

అర్వపల్లి : కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపాక సత్యంను జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గుడిపల్లి మధుకర్‌రెడ్డి మాట్లాడుకుందాం తన ఇంటికి రావాలని పిలిపించి దాడి చేయడం తగదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చాకలిగూడెంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపాక సత్యంతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న తమను ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన నాయకులు విమర్శించడం సరైంది కాదన్నారు. తమ కృషితోనే అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి అసెంబ్లీ స్థానాన్ని కాంగ్రెస్ కై వసం చేసుకుందన్నారు. సత్యంపై జరిగిన దాడికి సంబంధించి ఎలాంటి బహిరంగ చర్చకైనా తాము సిద్ధమన్నారు. సమావేశంలో నాయకులు శిగ నసీర్‌గౌడ్, పెసర సతీష్‌రెడ్డి, గిరిబాబు, లింగరాజు, మధు, లింగయ్య, రాజేష్, రాములు, నగేష్, శ్రీను, రాంబాబు, వెంకటేష్, ఉపేందర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

పెన్‌పహాడ్ : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తహసీల్దార్ లాలునాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఎంపీఓ సంజీవయ్య, ఏపీఎం అజయ్‌నాయక్, ఏఓ కృష్ణసందీప్, పంచాయతీ కార్యదర్శి అఖిల్, సంఘం అధ్యక్షురాలు రాయి శైలజ, కోశాధికారి గునగంటి చంద్రకళ, ఉపాధ్యక్షురాలు కంచర్ల లలిత, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చివ్వెంల : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ఏపీఎం సైదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మోదిన్‌పురం, తుల్జారావుపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో సీసీలు ఉపేందర్, వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కందగట్లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేయడానికి వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవరావు, తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, ఏపీఎం మంజుల, వ్యవసాయ అధికారిణి దివ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఏఓ, ఆర్డీఓ

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

తిరుమలగిరి : మండలంలోని జలాల్‌పురంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ హరిప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం మధుసూదన్, సీసీలు ఇద్దయ్య, రైతులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ లాలునాయక్

సన్నధాన్యం కొనుగోలుకు కేంద్రాల ఏర్పాటు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో సన్నధాన్యం కొనుగోలుకు అర్వపల్లి, కొమ్మాలలో గ్రామాల్లో ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఐకేపీ ఏపీఎం వలిశెట్టి మల్లేష్ తెలిపారు. మండలంలోని అర్వపల్లిలో బుధవారం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. సన్నధాన్యం పండించిన రైతులు ఈ రెండు కేంద్రాలలో అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో సీసీ నగేష్, సంఘబంధం అధ్యక్షురాలు మేకల సునిత, వీఓఏ కృష్ణకుమారి, నిర్వాహకులు లింగంపల్లి ఈశ్వరి, కనుకు రేణుక, స్వాతి, వీరమ్మ, రైతులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : జలాల్‌పురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ హరిప్రసాద్



చివ్వెంల : తుల్జారావుపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం



అర్వపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం మల్లేష్

పశువులకు టీకాలు వేయించాలి



టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

అర్వపల్లి : పశువులకు ఉచితంగా అందించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పాడిరైతులు వేయించాలని మండల పశువైద్యాధికారి బి.అర్జున్ కోరారు. మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో వీఎల్ఓ కేఎస్ఎస్ పద్మ, ఓఎస్ మధుసూదన్, యాకయ్య, రైతులు పాల్గొన్నారు.

రికార్డు అసిస్టెంట్‌లను జేఆర్ఓలుగా నియమించాలి

అర్వపల్లి : రాష్ట్రంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న 2,700మంది రికార్డు అసిస్టెంట్‌లను నూతన రెవెన్యూ చట్టంలో జూనియర్ రెవెన్యూ అధికారి (జేఆర్ఓ)గా నియమించాలని రికార్డు అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి వీరన్న, నర్సింహారావులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 55నుంచి 61సంవత్సరాల వయస్సు గల వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగం కల్పించాలన్నారు. ర్యాండమైజేషన్ సిస్టంలో ఉద్యోగం రాని వంద మంది రికార్డు అసిస్టెంట్‌లకు తక్షణమే పోస్టింగ్‌లు ఇవ్వాలని, వివిధ జిల్లాల్లో ఉద్యోగం చేస్తున్న వారికి సొంత జిల్లాలకు పంపించాలన్నారు. సమావేశంలో సంఘం నాయకులు దాసరి రమేష్, వేల్పుల అగేష్, జోగునూరి శ్రీకాంత్, కదారి రాములమ్మ, అరిగె శివకుమార్ ఉన్నారు.

యాకుబీ మృతికి సంతాపం

మద్దిరాల : మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎస్‌కె.ఫరీద్ మాతృమూర్తి ఎస్‌కె యాకుబీ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకన్న, మధుసూదన్, సుందర్, శ్రవణ్‌కుమార్ ఉన్నారు.

వర్షానికి నేలవాలిన వరిపంట



భీమ్లాతండాలో నేలవాలిన వరి

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి వరిపంట నేలవాలింది. ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చే క్రమంలో పంట నేలవాలడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్త చేస్తున్నారు. అధికారులు స్పందించి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.